తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
18 అక్టోబర్ 2024
పేజీలు : 08



Follow :

## ట్రిపుల్ ఐటీ ఇన్చార్జ్ వీసీగా ఏ. గోవర్ధన్ బాధ్యతలు

**భైంసా అక్టోబర్ 17 (జనంసాక్షి) :** ట్రిపుల్ ఐటీ ఇంచార్జి వీసీగా సీనియర్ ప్రొఫెసర్ ఏ గోవర్ధన్ గురువారం బాధ్యతలు చేపట్టారు. బాసర ట్రిపుల్ ఐటీ ఇంచార్జి వీసీగా, హైదరాబాదులోని ట్రిపుల్ ఐటీ క్యాంప్ ఆఫీస్ కి వచ్చిన ఆయనకు ట్రిపుల్ఐటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రణధీర్ సాగి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఆనంతరం క్యాంప్ ఆఫీస్ చాంబర్లో మాజీ వీసీ ప్రొఫెసర్



వెంకటరమణ నుంచి ఆయన బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి వీసీ ఏ గోవర్ధన్ మాట్లాడారు. ప్రతిష్ఠాత్మకమైన ట్రిపుల్ ఐటీకీ ఇంచార్జి వైస్ ఛాన్స్ లార్ గా బాధ్యతలు స్వీకరించడం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఇంచార్జి వీసీకీ పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, ట్రిపుల్ ఐటీ ఉద్యోగులు భాస్కర్ రేడ్డి, హరికృష్ణ పాల్గొన్నారు.

## సాగునీటి రంగంలో తూర్పు ఆదిలాబాద్‌కు అన్యాయం

- **ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు**

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో(జన సాక్షి) :** సాగునీటి రంగంలో తూర్పు ఆదిలాబాద్ జిల్లాలో గల 5 నియోజకవర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. గురువారం కొందరం భీం ఆసిఫాబాద్ జిల్లా జోడెద్ లో కొమరం భీమ్ 84వ వర్ధంతి ఉత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 2005లో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారని అన్నారు. కానీ కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత రిడిజన్ పేరుతో ఆ ప్రాజెక్టును కాలేశ్వరానికి తరలించకపోయి ఇక్కడ ప్రజానీకానికి ముఖ్యంగా రైతన్న గారికి తీవ్రమైన అన్యాయం చేసినట్లు తెలిపారు. మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృతంలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పూర్తి చేస్తే 5 నియోజవర్గాల రైతులకు లాభం చేకూరుతుందని అన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో ముఖ్యమంత్రి తెలంగాణ ఎన్టీ రామారావు హయాంలో ఐటీడీఏ ల ఏర్పాటుతో పండ్ల



తోటలు కళకళ లాడుతుండేవ ని అన్నారు. కానీ గడిచిన 10 సంవత్సరాల కాలంలో ఐటీడీఏలు పూర్తిగా నిర్వీర్యం అయినట్లు ఆరభించారు. జిల్లాలో కలెక్టరేట్ తర్వాత ఐటిడి ఏ ను గిరిజనులు దేవాలయంగా చూస్తారని అన్నారు. కొమరం భీమ్ జోడేఘాట్ పరిధిలోని 12 గ్రామాల్లోని 350 కుటుంబాలకు మొదటి దఫా లోనే పూర్తిస్థాయిలో ఇళ్లను ఇందిరమ్మ పథకం కింద నిర్మించి ఇవ్వాలని కోరారు.



## ప్రతి పథకం క్షేత్రస్థాయికి చేరాలి

**జాతీయ ఎస్సి కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్**

**భూపాలపల్లి, అక్టోబర్ 17, (జనం సాక్షి) :** ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం అర్హులైన నిరుపేదలకు అందాలని జాతీయ ఎస్సి కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే లతో కలసి అన్ని శాఖల అధికారులతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు, రూల్ ఆఫ్ రిజర్వేషన్లు, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకాల అమలులో నిర్లక్ష్యం జరిగితే అధికారులపై డిసిప్లినరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూమి లేని నిరుపేదలకు భూమి ఇవ్వాలని అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏమాత్రం సహించేది లేదని హెచ్చరించారు. రుణాలు పొందిన లబ్ధిదారులకు సకాలంలో సబ్సిడీ మంజూరుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. విడతల వారీగా సబ్సిడీ మంజూరు చేయడం వల్ల లబ్ధిదారులకు ఆర్థికభారం ఆవుతుందని ఆయన తెలిపారు. సకాలంలో సబ్సిడీ జమ కాకపోవడం వల్ల సిబిల్ స్కోర్ తగ్గిపోయి లబ్ధిదారులకు బ్యాంకర్లు రుణాలు ఇవ్వడం లేదని తెలిపారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీమ్ ఎక్కువ మంది లబ్ధిదారులు వినియోగించుకునే విధంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఈ పథకం వల్ల పేదల కుటుంబాలకు మేలు జరుగుతుందని అన్నారు. కోపరేటివ్ లేబర్ సొసైటీలు ఐదు ఉండగా ఒకటి ఎస్సి, ఒకటి ఎస్టికి ఉన్నదని, ఎలాంటి కొలెట్రాల్ సెక్యూరిటీ లేకుండా ఎస్సీలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని ఆయన తెలిపారు. బ్యాంకు రుణాలు మంజూరు చేసేందుకు అన్ని బ్యాంకుల కంట్రోలర్లు చర్యలు తీసుకోవాలని ఎల్డిఎంను ఆదేశించారు. ఇండస్ట్రియల్ పార్కులో స్థల కేటాయింపులో ఎస్సీలకు రోస్టర్ పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ జిఎంను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలకు పేద కుటుంబాలకు చెందిన చిన్నారులు ఉంటారని వారందరికీ పోషకాలతో కూడిన ఆహారం అందించాలని తెలిపారు. అంగన్ వాడి కేంద్రాల సేవలను నిరంతర పర్యవేక్షణ మిగతా 2లో..

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ బ్యూరో, అక్టోబర్17 (జనంసాక్షి) :** నాణ్యత ప్రమాణాలు పాటించి వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం లోకేశ్వరం మండలం అబ్దుల్లాపూర్ గ్రామంలో గ్రామీణభివృద్ధి సంస్థ, సమాఖ్య సంఘాలు, డిసిఎచ్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎం ఎస్ పి కంటే తక్కువకు కొనుగోలు చేయరాదన్నారు. రైతుల నుండి తక్కువ ధరకు కొనుగోళ్లు జరిపితే కేంద్రాల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వేయింగ్ మిషన్, ప్యాడి క్లీనర్, టార్పా లీన్, గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిఎం సివిల్ సప్లయ్ వేణుగోపాల్ కు సూచించారు. ప్రతి బ్యాగ్ లో 40కేజీల 700 గ్రాముల ధాన్యం ఉండాలని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా ప్రతి కేంద్రంలో మిగతా 2లో..

## ఘనంగా శ్రీ వాల్మీకి వేడుకలు

- **నివాళులు అర్పించిన ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 17(జనంసాక్షి) :** కలెక్టరేట్ కార్యాలయంలో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆయన చిత్ర ఫటానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ దినం జాతిని గుర్తుంచుకునే రోజు, ప్రపంచం ఉన్నంత వరకు రామాయణం, వాల్మీకి చరిత్ర ఉంటుందని, ఇతిహాసాల్లో మొదటిది రామాయణం, పెద్దది మహాభారతం. అలాంటి రామాయణాన్ని రచించింది ఒక బోయ కులానికి చెందిన చోరుడు అయిన వాల్మీకి. ఈయన ఇచ్చిన స్ఫూర్తితో అనేక మంది రచయితలుగా, కవులుగా మారారని అన్నారు. ఇతిహాసాలోని సారాంశాలను ఈ తరం పిల్లలకు అర్థమయ్యే విధంగా పాఠశాల కరికులంలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇలాంటి గొప్ప వారి చరిత్రల గురించి తెలుసుకోవడం నేటి తరానికి చాలా



అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, డిపిఆర్ఓ రఫిక్, కలెక్టరేట్ కార్యాలయ సూపరింటెండెంట్లు మహేశ్ బాబు, శివకుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యాజమాన్య విధానాన్ని మార్చుకోవాలి



**కాసిపేట అక్టోబర్ 17 (జనం సాక్షి) :** వరుసగా మూడు రోజులు విధులకు హాజరు కానీ కార్మికులను మరలా విధుల్లోకి తీసుకోవాలంటే జీఎం ఆలో లెటర్ తీసుకురావాలనే నిబంధనను యాజమాన్యం వెంటనే విరమించుకోవాలని ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్ అన్నారు. గురువారంకాసిపేట -2వ గని పై సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. వారు మాట్లాడుతూ .. ఎవరైతే కార్మికులు మూడు రోజుల కంటే ఎక్కువ గైహాజర్ ఐతారో వారు మరల విధులకు హాజరు కావాలంటే జనరల్ మేనేజర్ దగ్గర నుంచి స్లిప్ తెచ్చుకోవాలని కాసిపేట -2వ గని లో వేసిన నోటీస్ బోర్డ్ కి కార్మికులు మనో వేదనకి గురికావడం జరుగుతుందని, సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి తీసుకురావడానికి ఇలాంటి నోటిస్ బోర్డ్ లు వేస్తూ కార్మికుల ను అయోమయానికి గురించేస్తున్నారని అన్నారు. వెంటనే ఈ విధానాన్ని విరమించుకోవాలని లేకుంటే పెద్ద ఎత్తున కార్మికులను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారన్నారు. ధర్నా వద్దకు వచ్చిన గని మేనేజర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గనిలో కార్మికుల ఆబ్సెంట్ శాతం ఎక్కువ ఉన్నందున మూడు ఆబ్సెంట్లు అయితే జిఎం ఆఫీస్కు వెళ్లాలి అక్కడ కౌన్సిలింగ్ జరిగిన అనంతరం డ్యూటీ కి రావాలి అనీ నోటీసు బోర్డు వేసిన మాట నిజమే నాని ఇలా చేస్తే ఎక్కువ కార్మికుల డ్యూటీ లకు హాజరు అవుతారునే ఉద్దేశంతో ఈ నిర్ణయాన్ని తీసుకోవడం జరిగిందని, డ్యూటీలకు అందరు వచ్చే విధంగా చూడాలని చెప్పుతూ నోటీసు బోర్డు ద్వారా వేసిన నిర్ణయాన్ని విరమించుకున్నామని. పాత పద్ధతిలో ఆలో స్లిప్ విధానం కొనసాగిస్తానని అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రెటరీ గొల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కొండపల్లి నర్సయ్య, కమిటీ సభ్యులు సుధాకర్, వేణు గోపాల్, అరుణ్ కుమార్,రాజా కొమురయ్య, నీలయ్య, అంజద్ ఖాన్ గట్టు.అశోక్,సాగర్,శ్రీనివాస్,ప్రదీప్,మల్లేష్, తిరుపతి, పరశురాం, శివ గౌడ్, హరీష్ గౌడ్ కార్మికులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులను విమర్శిస్తే తగిన బుద్ధి చెప్తాం



**నస్పూర్, అక్టోబర్ 17, (జనం సాక్షి):** టీబీజీకేఎస్,ఏఐటీయూసీ నాయకులు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులైన ఐఎన్టియుసి అధ్యక్షుడు జనప్రసాద్,మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ని విమర్శిస్తే కార్మిక క్షేత్రంలో తగిన బుద్ధి చెప్తామని ఐఎన్టియుసి శ్రీరాంపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్ రావు హెచ్చరించారు. గురువారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పి 3 గని ఆవరణలో ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి పెట్టం శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ద్వార సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత 10 సంవత్సరాలు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం,దాని అనుబంధ కార్మిక సంఘమైన టీబీజీకేఎస్ గుర్తింపు హోదాలో ఉండి సింగరేణి భవిష్యత్తును అంధకారం చేశాయని అన్నారు.అలాగే ఏఐటీయూసీ నాయకులు సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా గుర్తింపు పత్రం తీసుకుంటే రాజకీయ జోక్యం కాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి కేంద్ర ఉపాధ్యక్షుడు కలవేన శ్యామ్, ఉప ప్రధాన కార్యదర్శి గరిగే స్వామి,జాతీయ సమితి సభ్యులు భీమ్ రావు, నాయకులు తిరుపతి,రాజు,గోపాల్ రెడ్డి,గోపాల్ రెడ్డి, వీరమల్లు,నరసింహారెడ్డి, వెంకటస్వామి, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలి

- ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్

నిర్మల్ బ్యూరో, అక్టోబర్17 (జనంసాక్షి,, నూతనంగా నియమితులైన నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీంరెడ్డిని ట్రస్మా నిర్మల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ కలిసి ,శాలువాతో సత్కరించి అభినందలను తెలిపారు.గురువారం స్థానిక కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి రైతుల సమస్యలను పరిరక్షించి వారిని అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను రైతులకు అందేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూట్ కమిటీ వైస్ చైర్మన్ మొయినుద్దీన్ ,అంబేకర్ ప్రసాద్ ,అజర్ లు పాల్గొన్నారు .

## పురాతన ఆలయాలను ఉపయోగంలోనికి తీసుకొని రావాలి

- జాకారం లోని శివాలయాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 17(జనంసాక్షి) :** పురాతన శివాలయాన్ని ఉపయోగం లోనికి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం ములుగు మండలం జాకారం లోని శివాలయాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆలయం చుట్టు ప్రక్కల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని పంచాయితి శాఖ అధికారులను ఆదేశించారు. ఆలయం స్థల హద్దులను గుర్తించి పూర్తి వివరాలను సమర్పించాలని రెవిన్యూ అధికారులను సూచించారు. గుడిని అభివృద్ధి చేయుటకు పురవస్తు శాఖ అధికారులు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

## ఎల్ఆర్ఎస్, ఇందిరమ్మ పథకాలను గిరిజనులకే అమలు చేయాలి

- కలెక్టర్ ని కోరిన.. ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి..
- కత్తిగూడెం సహకార సంఘం లో జరిగిన అవినీతి పైన విచారణ చేపట్టాలి..



**నూగూర్ వెంకటాపురం అక్టోబర్ 17(జనం సాక్షి ):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు భూ స్వాములకు, దళారులకు కొమ్ము కాస్తున్నాయని ఏ ఎన్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి విమర్శించారు. బుధవారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ ని కలెక్టర్ కార్యాలయం లో కలిశారు. కత్తిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అక్రమాలకు అడ్డాగా మారిందని కలెక్టర్ కు వివరించారు. ఫర్టిలైజర్ షాప్ ల యజమానులు దళారులుగా మారి రైతుల దెగ్గర చౌక ధరకు దాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు సహకార సంఘానికి విక్రయిస్తూ ఉన్నట్టూ నర్సింహా మూర్తి కలెక్టర్ దృష్టి కి తీసుకెళ్లారు. సన్న చిన్న కారు గిరిజన గిరిజనేతర రైతులను నిలువున ముంచు తున్నారని తెలిపారు. ఆరుగాలం ఎండనక వాన అనక శ్రమించి పండిన పంటను మొత్తం దళారులు తన్నుకు పోతున్నారని అన్నారు. రైతులను తమ భూముల్లో కూలీలను చేస్తూ అధిక వడ్డీలకు పెట్టుబడి పెట్టి అందినకాడికి దోచుకుంటున్నారు అని తెలియజేసారు. రైతులు కానీ వారి పేర్ల మీద ధాన్యాన్ని అమ్మి లక్షల రూపాయలు దళారుల ఖాతాల్లో జమ అవుతున్నాయని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర నేరుగా దళారుల జాబుల్లోకి వెళ్లే విధంగా చేసేది సహకార సంఘం లో పని చేసే అధికారులే అన్నారు. సన్న చిన్న కారు రైతులకు వ్యవసాయ రుణాలు ఇవ్వకుండా ఫర్టిలైజర్ యజమానులకు, దళారులకు కోట్ల రూపాయలు ఇస్తున్నారు అని అన్నారు. పేద గిరిజన గిరిజనేతర రైతులు దళారులను ఆశ్రయించి అధిక వడ్డీలకు పెట్టుబడులు తెచ్చి, తక్కువ ధరకు అమ్ముకొని నిలువునా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ , ఎల్ ఆర్ ఎస్ పథకాలు షెడ్యూల్ ఏరియాలో గిరిజనులకు మాత్రమే వర్తింప జేయాలనీ, గిరిజనేతరులకు నిలిపి వేయాలని కలెక్టర్ ని కోరినట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ కమిటీలు రద్దు చేయాలని, పెసా గ్రామసభల ద్వారానే లబ్ది దారుల ఎంపిక ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్ కు వివరించి నట్లు తెలిపారు. లే ఔట్ రెగ్యులజేషన్ విధానం షెడ్యూల్డ్ ఏరియాలో నిషేధం అన్నారు. 1/70 చట్టాన్ని ఉల్లంఘించేది గా ఉందని అన్నారు. ఎల్ ఆర్ ఎస్ పథకాన్ని కూడా గిరిజనులకు మాత్రమే వర్తింప జేయాలనీ అన్నారు. కత్తిగూడెం సహకార సంఘం లో జరిగిన కోట్ల రూపాయల అవినీతి బాగోతం పైన సమగ్ర విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించి, అనుమతులు లేని ఎరువుల దుకాణాలను తక్షణమే రద్దు చేయాలని కలెక్టర్ ని కోరినట్లు తెలిపారు.

# ప్రతి పథకం క్షేత్రస్థాయికి చేరాలి

చేయాలని సంక్షేమ అధికారిని ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస యోజన పథకంలో ఇల్లు లేని నిరుపేద ఎస్సిలకు ఇండ్లు మంజూరు చేయాలని స్పష్టం చేశారు. మరుగుదొడ్లు లేని ఎస్సి కుటుంబాలను గుర్తించి మరుగుదొడ్లు మంజూరు చేయాలని, ఆరుబయట మల విసర్జన చేయడం సామాజిక నేరమని ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్డి వినియోగించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో తక్షణమే ఎస్ఐఆర్ నమోదు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. విచారణ పేరుతో కాలయాపన చేయొద్దని ఆయన తెలిపారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో ఎఫ్ఐఆర్ నమోదులో ఎలాంటి విచారణ లేకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వాల నుండి వేతనాలు తీసుకుంటున్నామని ప్రజలకు సేవలందించాలని ఆయన ఉద్యోగులకు సూచించారు. దేశం మొత్తం పర్యటిస్తూ సమీక్షలు నిర్వహిస్తున్నామని, విధుల నిర్వహణ సక్రమంగా చేయకపోతే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఎస్సి కమిషన్ డిసిప్లీనరి చర్యులు తీసుకుంటుందని తెలిపారు. అన్ని శాఖల్లో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు అమలుతీరును సమీక్షించిన ఆయన జిల్లా కలెక్టర్ ను, ఎస్పి, అధికారులను అభినందించారు. ఈ సమీక్షా సమావేశంలో జాతీయ ఎస్సి కమిషన్ సంచాలకులు డా సునీల్ కుమార్ బాబు, రీసెర్చ్ అధికారి వరప్రసాద్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ఎస్సి అభివృద్ధి అధికారి సునీత, ఆర్డిఓ మంగిలాల్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు. పాల్గొన్నారు.

## నేషనల్ హైవే కోసం భూ సేకరణ సర్వే



**మహదేవపూర్ అక్టోబర్ 17( జనం సాక్షి):** కాళేశ్వరంలో నేషనల్ హైవే కోసం సంబంధిత అధికారులతో కలిసి రైతులను సంప్రదించి జాయింట్ సర్వే నిర్వహించమని డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ అన్నారు. నేషనల్ హైవే( ఎన్ హెచ్ 353) కు సంబంధించి భూ సేకరణ ఎంజాయ్ మెంట్ సర్వే చేయుటకు రెవెన్యూ ఇంజనీర్ సర్వే అధికారుల తో కలిసి కాళేశ్వరం గ్రామంలోని భూములు కోల్పోతున రైతుల సంప్రదించి రైతులతో మాట్లాడడం జరిగిందని నాయక్ తాసిల్దార్ అన్నారు. అదేవిధంగా రైతులు సానుకూలంగా స్పందించి సర్వే చేయుటకు ఒప్పుకున్నారని కానీ కొందరు రైతులు భూసేకరణకు అభ్యంతరం సర్వే కి సహకరించకపోవడం వల్ల వచ్చిన సర్వే చేయలేకపోయారని ఆయన అన్నారు. ఎంజాయ్ మెంట్ సర్వే లో ఎన్ హెచ్ డి ఈ ఈ కిరణ్ కుమార్. ఏ ఈ లు డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ.డ డిప్యూటీ ఇన్స్పెక్టర్ గణేష్ యాదవ్ సర్వేర్ రాజ్య మహేష్ గిరిధర్ జగన్మోహన్ రెడ్డి ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

తాగునీరు, టెంట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి రైతు ఆధార్, బ్యాంక్ ఖాతా, పట్టా పాస్ బుక్ జిరాక్స్ కాపీలు, ఫోన్ నెంబర్ తప్పనిసరి అందజేయాలని అన్నారు. తేమ శాతం వివరాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని, రెవెన్యూ, పౌర సరఫరాలు, వ్యవసాయ శాఖల అధికారులు కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ రిపోర్టులను అందజేయాలనీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, పౌర సరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్, తహసీల్దార్ మోతిరాం, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మీడియాకు స్ఫూర్తి షోయబుల్లా ఖాన్

- **ఘనంగా షోయబుల్లా ఖాన్ 104వ జయంతి వేడుకలు**



**కొత్తగూడ అక్టోబర్ 17 జనంసాక్షి:** పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామిక విలువలు కోసం, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడిన అక్షర యోధుడు షోయబుల్లా ఖాన్ అని,మతోన్మాదం దేశమంతటా మరోసారి ప్రజ్వరిల్లుతున్న ప్రస్తుత తరుణంలో ఆయన పోరాటాన్ని, త్యాగాన్ని స్మరించుకోవాల్సిన అవసరం ఉంది అని,ఆయన బోధించిన సమభావన స్ఫూర్తిని ఆవాహన చేసుకోవాలి వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) కొత్తగూడ మండల అధ్యక్షులు ఎస్. కె.సల్మాన్ పిలుపునిచ్చారు. గురువారం నాడు మండల కేంద్రము లో షోయబుల్లా ఖాన్ 104 వ జయతిని పురస్కరించుకొని స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయం లో ఆయన చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం మండల కేంద్రంలో నీ బురుగుంపు ఎంపీయూపిఎస్ పాఠశాల విద్యార్థులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐజేయూ మండల అధ్యక్షులు ఎస్. కె.సల్మాన్ మాట్లాడుతూ జర్నలిస్టు రాణా అయూబ్ పోస్టులను ప్రభుత్వ ఆదేశాలకు తలొగ్గి 'ట్విటర్' సంస్థ తొలగించింది. జర్నలిస్టు రవీష్‌కుమార్, తులసి చందు ఇట్లా వందలాది ప్రశ్నించే వారిని ట్రోలింగ్ చేయడం, కొన్ని చోట్ల భౌతిక దాడులకు గురి చేయడం నిత్యకృత్యమయింది. ఇట్లా మీడియా స్వేచ్ఛ ప్రమాదంలో ఉన్న ప్రస్తుత తరుణంలో దేశ ఐక్యత, లౌకిక, ప్రజాస్వామిక విలువల కోసం, పత్రికా స్వేచ్ఛ, భావ ప్రకటనా స్వేచ్ఛ కోసం, నమ్మిన సిద్ధాంతాన్ని ప్రచారం చేసే, నిజాల్ని వెలుగులోకి తెచ్చే జర్నలిస్టుల హక్కుల కోసం ప్రాణాలను పణంగా పెట్టి కొట్లాడిన హైదరాబాద్ వీరుడు షోయబుల్లా ఖాన్‌ని మళ్ళీ మళ్ళీ స్మరించుకోవాలి అని, షోయబుల్లా ఖాన్ హత్య ప్రజాస్వామ్యానికి, లౌకిక విలువలకు, పత్రికా స్వేచ్ఛకు పెద్ద విఘాతం. ఆయన చనిపోయి 75 ఏండ్లయిన తర్వాత కూడా ఇప్పుడు అంతకంటే పెద్ద ప్రమాదాన్ని మీడియా ఎదుర్కొంటున్నదశ్రీనని రాజ్యాంగం మనకు ఆర్టికల్ 19(1)ఎ లో కల్పించిన భావప్రకటనా స్వేచ్ఛకు భంగం కలుగుతున్నది. ఇట్లాంటి సందర్భంలో మనం మరింతగా షోయబుల్లాఖాన్ లాంటి త్యాగధనుల స్ఫూర్తిని ఆవాహన చేసుకోవాలి. ఇది సెక్యులర్ శక్తులు ప్రస్తుత మతోన్మాద సందర్భంలో చేయాల్సిన అవసరమైన పనీ అని,ప్రస్తుతం దేశమంతటా రగులుస్తున్న చిచ్చును చల్లార్చాలన్నా, షోయబ్ ఆశయాలు సదా ప్రచారంలో ఉండాలన్నా ఆయన స్మారకంగా ప్రతియేటా హిందూ,ముస్లిం ఐక్యతను కాపాడి, పెంపొందించే ఒక ఉత్తమ జర్నలిస్టుకు తెలంగాణ 'మీడియా అకాడెమి' తరపున అవార్డు ఇవ్వాల్సిన అవసర మున్నది. అంతేగాదు ఆయన జీవితాన్ని పాఠ్యాంశంగా బోధించాల్సిన అవసరమున్నది సల్మాన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ పాత్రికేయులు అడ్డగట్ల నరేందర్, ఐజేయూ జిల్లా నాయకులు పాలడుగు శ్రీధర్, జంగాల వినయ్ కుమార్, మహమ్మద్ అజ్మీర్, శెట్టి పరుశురాం, మండల ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్, ముఖ్య సలహాదారులు బొజ్జ సునీల్, ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్,ఉబ్బనీ శ్రీహరి, సంతోష్, ఎజాజ్ అలీ, రాజుకుమార్, దేవేందర్, రాకేష్, వెంకన్న,అశోక్ ,తదితరులు పాల్గొన్నారు.



## మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

**భూపాలపల్లి, అక్టోబర్ 17, (జనం సాక్షి) :** మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా ఐ డి ఓ సి కార్యాలయ సమావేశపు హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాల్మీకి సందేశాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని మహర్షి వాల్మీకి యొక్క సందేశాలు సమాజాన్ని సద్గుణ మార్గంలో నడిపే విధంగా ఉంటాయని అన్నారు. వాల్మీకి జీవితం, సాహిత్య సేవలు, సమాజానికి ఎంతో ఆచరణాత్మకమని తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ వాల్మీకి, ప్రాచీన భారతీయ సంస్కృతి, సాహిత్యంలో ప్రముఖ వ్యక్తి అని అన్నారు. రామాయణం వంటి మహా కావ్యాన్ని రచించి, సామాన్య ప్రజలకు నైతికత, ధర్మం, మరియు జీవన సారాన్ని నేర్పించారని అన్నారు. వాల్మీకి జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి శైలజ, వివిధ కుల సంఘాల నాయకులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంటను నాశనం చేస్తున్న కత్తెర పురుగు

- **ఇప్పటికే వందల ఎకరాలు దెబ్బ తిన్న వైనం**
- **మేల్కొకపోతే మరింత ముప్పు**



**గంగారం అక్టోబర్ 17 (జనం సాక్షి) :** మొక్కజొన్న పంటపై కత్తెర పురుగు మొలక దశ నుంచె పురుగు ఉధృతస్థాయిలో దాడి చేస్తుంది ఐదు రోజులకు, వారానికి ఒకసారి నివారణ మందులు పిచికారి చేసినా ఫలితం ఉండడం లేదు మందు ప్రభావం తగ్గిన వెంటనే మళ్లీ విజృంభిస్తుంది ఇప్పటికే వందలు ఎకరాల్లో పంట నాశనం అయింది అధికారులు మేల్కొని తక్షణమే నివారణ చర్యలు చేపట్టకపోతే మరింత ముప్పు తప్పదు గంగారం మండలంలోని నర్సగూడెం, చింతగూడెం, జంగాలపల్లి, పెద్దఎల్లాపురం తదితర గ్రామాలలో వందల ఎకరాల్లో మొక్కజొన్నను రైతులు సాగు చేస్తున్నారు కత్తెర పురుగు మొలక దశ నుంచి పంటలు నాశనం చేస్తున్నాడంతో రైతులు లాబోదిబోమట్టున్నారు పంట వేసిన నుంచే పురుగు వదలడం లేదు దీంతో బయట మార్కెట్లో దళారులు పురుగుమందును అధిక రేట్లకు అమ్ముతున్నారు దీంతో రైతులు కత్తెర పురుగు నివారించలేక పెట్టుబడులు కూడా రాని పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. ఇప్పటికైనా మండల వ్యవసాయ అధికారులు స్పందించి రైతులకు దీనిపై అవగాహన చర్యలు చేపట్టాలని నేను యెడల పెద్ద మొత్తంలో రైతులు నష్టపోతారని రైతులు కోరుతున్నారు

## కుమారస్వామి పార్టీ నుంచి సస్పెండ్



**చెన్నరావు పేట (జనంసాక్షి) :** పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న చెన్నారావుపేట గ్రామానికి చెందిన కుండే కుమారస్వామిని ఎంఎల్ఏ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టుగా గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి నరసయ్య వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 17 (జనం సాక్షి) :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం లో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు గురువారం రోజు న ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి సీనియర్ అసిస్టెంట్ రమేష్ పూలమాల లు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ప్రేమయ్య,ఎంపీడీవో కార్యాలయ అధికారులు,టిఏలు, ఎఫ్ఏ లు తదితరులు పాల్గొన్నారు.

## షోయబ్ ఉల్లాఖాన్ ను ప్రతి జర్నలిస్టు ఆదర్శంగా తీసుకోవాలి

- **తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య**



**తొర్రూరు టౌన్ ,అక్టోబర్ 17 (జనం సాక్షి) :** అసమాన కాలం యోధుడు తొలితరం జర్నలిస్టు షోయబ్ ఉల్లాఖాన్ ను ప్రతి ఒక్క జర్నలిస్టు ఆదర్శంగా తీసుకొని ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అన్నారు. గురువారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో తెలంగాణ జర్నలిస్ట్ ఫెడరేషన్ తొర్రూరు మండల సభ్యుల ఆధ్వర్యంలో ఆసమాన కలం యోధుడు, నిజాం ప్రభుత్వ పాలనకు ఎదురు నిలిచి అక్షర తూటాలను పేల్చిన తొలితరం ఉద్యమ జర్నలిస్ట్ షోయబ్ ఉల్లా ఖాన్ జయంతి సందర్భంగా యాకయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు ఎదురు తిరిగి కథనాలు రాసిన కలం కార్మికుడు షోయబ్ ఉల్లాఖాన్ అని అన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తిని ఆదర్శంగా తీసుకొని కథనాలు రాయాలని... ఇటీవల హైకోర్టు కూడా జర్నలిస్టులు ప్రభుత్వాలను ప్రశ్నించిన వారే నిజమైన జర్నలిస్టులని ప్రభుత్వాలను విమర్శించే కథనాలు రాసే హక్కు జర్నలిజానికి జర్నలిస్టులకు ఉందని ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ విమర్శిస్తూ కథనాలు రాసే వారిపై కేసులు పెట్టడం గాని వారిని భయభ్రాంతులకు గురి చేయడం గాని వారిని తిట్టడం గాని చేస్తే కఠిన శిక్షలు ఉంటాయని తీర్పునివ్వడం ఆశించదగ్గ విషయమని అన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా ప్రజల పక్షాన నిలిచి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే వారే నిజమైన కలం కార్మికులని ప్రతి ఒక్కరూ షయం ఉల్లాఖాన్ ను ఆదర్శంగా తీసుకొని కథనాలు రాయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు చేను రామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శులు సర్వి నాగరాజు, వేర్పుల మహేందర్, సభ్యులు చీకటి వీరన్న, మహంకాళి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు

- **సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్**



**ఏటూరునాగారం, అక్టోబర్ 17(జనంసాక్షి) :** మండల కేంద్రంలో సిపిఎం పార్టీ జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశం ఎండి దావూద్ అధ్యక్షతన బి ఆర్ ఫంక్షన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్, సూడి కృష్ణారెడ్డి సంయుక్తంగా మాట్లాడుతూ.., ఏజెన్సీలోని గిరిజన చట్టాలని ఉల్లంఘిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అటవీ పరిరక్షణ చట్టం 2022 ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఏజెన్సీ చట్టాలను అతిక్రమించి ఆదానికి నాలుగున్నర లక్షల ఎకరాలు ఛత్తీస్గఢ్ లో అటవీ భూమిని కేటాయించిందని పేర్కొన్నారు. అంతేగాకుండా రాష్ట్రంలో రామగుండం లో రాడార్ యంత్రాన్ని ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించారని తప్పుపట్టారు. అంతేకాకుండా సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటూ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నికరంగా రాష్ట్ర ప్రయోజనాల్ని కాపాడడం కోసం ప్రయత్నించకుండా మెతక వైఖరి అవలంబిస్తున్నాడని ఆరోపించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి రెడ్డి సాంబశివ, రత్నం రాజేందర్, కొప్పుల రఘుపతిరావు, పొదిళ్ల చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# అపరిచితుల పట్ల జాగ్రత్త

**జనం సాక్షి రఘునాథపల్లి అక్టోబర్ 17:** -ప్రజలు అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎవరైనా అనుమానితులు మీ చుట్టు పక్కల సంచరించి నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని జనగామ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన తన కార్యాల యంలో



విలేకరులతో మాట్లాడుతూ ఎవరైనా బ్యాంకులకు వెల్లి డబ్బులు డ్రా చేసి వాటిని తీసుకుని వెళుతున్న క్రమంలో అపరిచిత వ్యక్తులు మీతో పాటు ప్రయాణించి మీ యొక్క దృష్టిని మరల్చి డబ్బులను దొంగతనం చేయుచున్నారు కావున ప్రజలు బ్యాంకులకు వెళ్లినప్పుడు మరియు నగదు తీసుకు వెళుతున్నప్పుడు చుట్టుపక్కల ఎవరైనా అపరిచిత వ్యక్తులు మిమ్మల్ని గమనిస్తున్నట్లు అనిపించినట్లయితే వెంటనే డయల్ 100 కు గాని లేదా స్థానిక పోలీస్ స్టేషన్, ఎస్సై కి గాని ఫోన్ చేసి సమాచారం అందించగలరని తెలియజేశారు

# జల్ జంగల్ జమీన్ కోసం పోరాడిన గొప్ప నాయకుడు కొమరం భీం



**గంగారం అక్టోబర్ 17 ( జనం సాక్షి )**గంగారం మండలం మదగూడెం గ్రామంలో తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఆదివాసీల ఆశాజ్యోతి, తెలంగాణగా ఉద్యమ స్ఫూర్తి ప్రదాత కొమరం భీం 84 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామ కూడలిలో ఆదివాసీ జెండా ఎగరేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు సువర్నపాక వెంకటరత్నం మాట్లాడుతూ నాడు ముస్లిం రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఉద్యమించి ఆదివాసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఘనుడు కొమరంభీమ్. ఆయనస్ఫూర్తితో నేడు తుడుందెబ్బ ఉద్యమం జరుగుతోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాప అశోక్, ఉద్యోగుల సంఘం నాయకుడు దనసరి రామ్మూర్తి, దొర, పటేల్ బీరబోయిన సమ్మయ్య, చందయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు

# టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో జిటిఏ

## (గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ )



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 17 (జనం సాక్షి)** వరంగల్, నల్గొండ, ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గం ఎన్నికలలో బరిలోకి దిగాలని జిటిఏ రాష్ట్ర నాయకత్వం యోచిస్తోంది. 2023 మార్చి నెలలో జరిగిన హైదరాబాద్, మహబూబ్నగర్, రంగారెడ్డి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ గా జిటిఏ తరుపున పోటీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు కాసం ప్రభాకర్ ఏడవ స్థానంలో నిలిచారు. 2025 మార్చి లో జరుగనున్న నల్గొండ, ఖమ్మం, వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో కూడ పోటీచేయాలని భావిస్తున్నది. వరంగల్ అర్బన్ ప్రాంతంలో యూనియన్ కు గట్టి పట్టు ఉండడం కలిసి వచ్చే అంశంగా భావిస్తున్నారు.. అలాగే నల్గొండ, భువనగిరి, ఖమ్మం పట్టణాల పరిదిలో జిటిఏ కు మంచి ఓటు బ్యాంకు కలదు. ఈ దఫా ఎన్నికల బరిలో రాష్ట్ర అధ్యక్షులు కాసం ప్రభాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గం రవి మరియు వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్లపెల్లి ప్రకాష్ గౌడ్ లలో ఒకరిని బరిలోకి దింపాలని రాష్ట్ర నాయకత్వం ఆలోచిస్తున్నట్టుగా సమాచారం. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు కార్యక్రమంప్రభుత్వ ఉపాధ్యాయ సంఘ ం( జిటిఏ ) ఆధ్వర్యంలో వరంగల్ లోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నమోదు కార్యక్రమం చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో జిటిఏ వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్లపెల్లి ప్రకాష్ గౌడ్ మరియు ప్రధాన కార్యదర్శి పబ్బోజు వీరచారీ, రఘు, నవీన్, వివేకానంద, కిరణ్, గంగాధర్, రాములు, కోటేశ్వర్, శ్రీనివాస్ తదితర జిల్లా, మండల బాధ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ ,షార్ట్ ఫిలిం పోటీలకు ఆహ్వానం

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**వరంగల్ బ్యూరో, అక్టోబర్ 17 (జనం సాక్షి)** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్: పరిధిలో విద్యార్థిని, విద్యార్థులకు, యువతి, యువకులకు ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ మరియు అదేవిధంగా షార్ట్ ఫిల్మిలకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్టు వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇందుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ (పోలీస్ ఫ్లాగ్ డే) పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈనెల 21 నుంచి 31 వరకు వారోత్సవాలు నిర్వహించ బడుతాయని. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఈ మధ్య కాలంలో తీసిన (3) ఫోటోలు మరియు తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 22వ తేదీలోపు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10 %ఇ% 8 సైజ్ ఫోటోలను వరంగల్ పోలీసు కమిషనరేట్ పీఆర్డీఓకు అందజేయాలన్నారు.ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సహికులు మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు,అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన,ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ,సైబర్ నేరాలు ఈవ్టీజింగ్,ర్యాగింగ్,మత్తు పదార్థాల సేవనం, వాటి అనర్థాలు ఇతర సంద ర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2023 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు) తీసిన మూ డు ఫోటోలు, షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాల్సి వుంటుంది. మరిన్ని వివరాల కోసం 8712685050 నెంబర్ ద్వారా పీఆర్ఓ ను సంప్రదించాలన్నారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం శ్రమించి అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న పోటీలకు విద్యార్థులతో పాటు, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోలీస్ కమిషనర్ కోరారు.-

బాణాసంచా విక్రయ కేంద్రాల అనుమతికై దరఖాస్తు చేసుకొండి

తాత్కాలిక బాణాసంచా విక్రయాలకు అనుమతి కోసం ఆసక్తి కల్గిన వ్యక్తులు,సంస్థలు దరఖాస్తు చేసుకోవాలసిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం ప్రకటన విడుదల చేశారు. దరఖాస్తు చేసుకునే వారు దరఖాస్తు ఫారంతో తప్పనిసరిగా అగ్నిమాపక విభాగం అధికారులు జారీచేసిన ఎన్. ఓ. సి తో పాటు, ప్రవైయిటు స్థలాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు అయితే స్థల యజమాని అనుమతి పత్రం, అలాగే ప్రభుత్వ స్థలాల్లో అయితే సంబందిత ప్రభుత్వ అధికారుల అనుమతి పత్రం,పక్క నిర్మాణాల్లో ఏర్పాటు చేసుతున్నట్లు అయితే పక్కవారి అనుమతితో పాటు పక్క భవన బ్లూ ప్రింట్ తో పాటు స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా, ఆదాలట్ శాఖలో ఎనిమిది వందల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు జామచేసినట్లుగా బ్యాంక్ చాలన్ తో దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుంది. పూర్తి చేసిన దరఖాస్తులను అక్టోబర్ 22వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులు బాణాసంచా అనుమతులు జారీ చేస్తారు . ఎవరైనా ఎలాంటి అనుమతులు లేకుండా బాణసంచా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# నేరాల అదుపులో విద్యార్థులది కీలక పాత్ర

## గుడ్ టచ్- బ్యాడ్ టచ్ పై అవగాహన



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 17 (జనం సాక్షి)** నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవ చ్చని వరంగల్ షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ బి. సూర్యనారాయణ అన్నారు. ఎస్ ఆర్ వివేకానంద హై స్కూల్ పద్మాక్షి కాలనీ లో దాదాపు 100 మంది విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఈవ్ టీజింగ్ మరియు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, టి-సేఫ్ అప్ పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై, టీ -సేఫ్ అప్ పై అవగాహన కలిగి ఉండాలని, అన్నారు మరియు సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ1930 కి పిర్యాదు చేయాలి. అన్నోన్ నెంబర్స్ నుండి మహిళలకు ఎవరి నుండైన ఇబ్బందులుకు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీమ్ వారికి సమాచారం ఇవ్వాలని,మా షీ టీమ్ మొబైల్ నంబర్స్ సి. పి. వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్. ఐ. వాట్సాప్ నెంబర్ 8712685270 కి పిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామని అన్నారు. విద్యార్థులు సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తో పంచుకోవాలని, అలా పంచుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలో నివారించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రిన్సిపాల్ పి. శ్రీకాంత్ ,టీచర్స్ ఎం. శ్రీనివాస్ టి. రమేష్ మరియు షీ టీమ్ నుండి హెడ్ కానిస్టేబుల్ బి.సూర్యనారాయణ ,కానిస్టేబుల్ కే. వంశీకృష్ణ, ఉమెన్ కానిస్టేబుల్ సువార్త మరియు భరోసా టీం నుండి రజిత, సుమలత కౌన్సిలర్ తదితరులు హాజరైనారు.

# మాజీ సర్పంచ్ అనిల్ ను పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి



**పరకాల అక్టోబర్ 17 (జనం సాక్షి):**-పరకాల నియోజకవర్గం గీసుగొండ మండలం బొడ్డుచింతలపల్లి మాజీ సర్పంచ్ కేదాసి అనిల్ కు హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో గుండె ఆపరేషన్ కాగా గురువారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాస్పిటల్ కు వెల్లి పరామర్శించారు.ఈ సందర్భంగా సర్జరీ చేసిన వైద్యులు డాక్టర్ నాగేశ్వర్ రావు తో మాజీ ఎమ్మెల్యే మాట్లాడి అనిల్ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ధర్మారెడ్డి వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# గ్రామ సభలో ఇందిరమ్మ కమిటీ ఎంపిక చేయాలి

## బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు



**పర్వతగిరి అక్టోబర్ 17 (జనం సాక్షి)**ఇందిరమ్మ కమిటి ఎంపికలో గ్రామ సభల్లో నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని బిఆర్ఎస్ నాయకులు స్థానిక ఎంపీడీవో శంకర్ నాయక్ ఎమ్మార్వో వెంకటస్వామికి వినతిపత్రం ఇచ్చారు.గతంలో ఇందిరమ్మ ఇల్లు కేటాయించి అనేక అక్రమాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్పడ్డారని ఇప్పుడు కూడా కాంగ్రెస్ నాయకులను కమిటీలో చేర్చి పాత పరిస్థితే తీసుకురావొద్దని అన్నారు.ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఎర్రబెల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ళ,గ్రామ సభల్లో ప్రజల సమక్షంలో కమిటీలను ఏర్పాటుచేయాలి లేదంటే బీఆర్ఎస్ తరఫున పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని అన్నారు. ఇందిరమ్మ కమిటీల్లో కేవలం కాంగ్రెస్ పార్టీకి చెందిన వారిని మాత్రమే ప్రతిపాదిస్తున్నారని, నిబంధనలను పట్టించుకోవడం లేదని ప్రస్తుతం వేసిన ఇందిరమ్మ కమిటీలను రద్దుచేసి కొత్త కమిటీలు వేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్య క్రమంలో మాజీ యంపిపి కమలా పంతులు,రైతు బంధు మండల కోర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్,మాజి సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు,మాజీ యంపిటిసిలు మాదుగుల రాజు,మోహన్ రావు,మల్లయ్య,ఎస్కే షబ్బీర్ అలీ,మాజీ సర్పంచ్లు ఆమడగాని రాజు,వర్కాల రమేష్,కొంకపాక రాజు,దండు అశోక్,పట్టణ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకన్న,గద్దె యాకయ్య,దర్నోజు దేవేందర్, రంగు కుమార్,సముద్రాల రాజయ్య, మండల మహిళా నాయకురాలు బరిగల విజయ,పీటల రాజు,చిరుత విజయ్,దొమ్మటి రాజు సోషల్ మీడియా మండల కన్వీనర్ బోట్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**బెల్లంపల్లి, అక్టోబర్ 17, (జనంసాక్షి )**బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని భక్తంజనేయ స్వామి దేవాలయంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాల్మీకి మహర్షి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి సురేష్, ఆలయ పూజారి దురిశెట్టి మాధవ చారి, వాల్మీకి బోయ కుల సంఘం నాయకులు బండి రాకేష్, గుజ్జుల బానేష్, అబ్బర్ల శ్రీశైలం, అబ్బర్ల రాజు, అబ్బర్ల వెంకటేష్, బోగే గణేష్, అబ్బర్ల అంజన్న, అబ్బర్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కుమ్రం భీంకు ఘన నివాళులు



**దస్తురాబాద్ అక్టోబర్ 17 (జనంసాక్షి):**మండల కేంద్రంలోని కుమ్రం భీం చౌరస్తా వద్ద ఆదివాసీ హక్కుల పోరాట సమితి(తుడుం దెబ్బ) మండల కమిటీ ఆధ్వర్యంలో కుమ్రం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించామని తడుం దెబ్బ అధ్యక్షులు మెస్రం సురేందేర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ భీం యొక్క పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తామని అన్నారు. అనంతరం జెండా ఆవిష్కరించి భీం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ మండల ప్రధాన కార్యదర్శి తొడసం కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు సిడం రాజు, కుర్సెంగ మోహన్, సాహకార్యదర్శి మెస్రం లక్ష్మీపతి,మడవి మహేష్, మొదలగు నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాలో కీలకపాత్ర పోషించాలి

**నెరడిగొండ అక్టోబర్17(జనంసాక్షి):**మెరుగైన సమాజాన్ని తీర్చిది ద్దడంలో ప్రభుత్వ ఉద్యోగ రీత్యా కీలక పాత్ర పోషించాలని మండల ఎంపీడీఓ రాజ్ వీర్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నియమించిన వివిధ శాఖల్లో నూతన ఉద్యోగాలు సాధించిన వారికి గురువారం రోజున ముగ్గురికి ఘనంగా సన్మానించారు.కిషోర్ బొరిగాం గ్రామ అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శి డిఎస్ సిలో సెకండరీ గ్రేడ్ టీచర్ గా ఉద్యోగం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా మండలం లో నూతన బాధ్యతలు స్వీకరించారు. అలాగే సందీప్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఉద్యోగం పొందినం దుకు విరికి పలికి ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమంలోమండల ఎంపీడీఓ రాజ్ వీర్ ఎంపీవో లక్ష్మన్ ఈజీఎస్ఏ పిఓ వసంత్ రావు సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రిటైర్డ్ పిఈ టి మృతి



**ఖానాపూర్ రూరల్ 16 అక్టోబర్ (జనం సాక్షి):** రోడ్డు ప్రమా దంలో గాయపడ్డ రిటైర్డ్ పిఈటి ఉపాధ్యాయులు నాఫే ఖాన్ (58) బుధవారం హైదరాబాదు ఆస్పత్రిలో మృతి చెందాడని ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 14 ఖానాపూర్ లోని శివాజీ నగర్ లో గల తమ పాత ఇల్లు కూల్చివేసి పనులు పూర్తి చేసుకొని రిటైర్డ్ పి ఈ టీ నాఫే ఖాన్ మోటార్ సైకిల్ పై తిరిగి నిర్మల్ తన నివాస గృహానికి వెళుతుండగా ఎక్బల్ పూర్ గ్రామ శివారు వద్ద మోటార్ సైకిల్ అదుపుతప్పి డివైడర్ కు ఢీకొట్టింది. కాగా ఆ ఘటనలో తలకు తీవ్ర గాయాలు కావడంతో వైద్య చికిత్సల కోసం బాదితున్ని హైదరాబాద్ కు తరలించారు. కాగా బాధితుడు బుధవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు కాగా దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**దస్తురాబాద్ అక్టోబర్ 17 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని దేవునిగూడెం గ్రామంలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో గురువారం వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించామని అధ్యక్షుడు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రామాయణ గ్రంథ రచయిత వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకొని గ్రామంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి, అన్న ప్రసాదం చేసామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మస్కాపూర్ హైస్కూల్ లో నూతన ఉపాధ్యాయులు

**ఖానాపూర్ రూరల్ 16 అక్టోబర్ (జనం సాక్షి):** ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ ఉన్నత పాఠశాలకు 7గురు నూతన ఉపాధ్యాయులు నూతనంగా బాధ్యతలు చేపట్టారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భోనగిరి నరేందర్ తెలిపారు నూతన డీఎస్సీ లో మస్కాపూర్ ఉన్నత పాఠశాలకు 7గురు కొత్త టీచర్లను కేటాయించగా బుధవారం 6గురు విధుల్లో చేరారు. ఈ మేరకు ప్రధానోపాధ్యాయులు తమ విధి నిర్వహణ పత్రాలను ఉపాధ్యాయులకు అందించారు. సోషల్ కు అర్.కిషన్, ఏం. చందన, సైన్స్ కు, ఎండి. షఫీ, సిహెచ్ విజయ్ కుమార్, మ్యాథ్స్ సయ్యద్ ఫరాజ్, జె. లక్ష్మన్ రావు లు విధుల్లో చేరారు.

# ఆదాయం ఫుల్..సౌకర్యాలు నిల్

## తొర్రూరు బస్టాండులో బస్సులు లేక ప్రయాణికుల ఇబ్బందులు

### చినుకు పడితే చిత్తడే



**తొర్రూరు టౌన్, అక్టోబర్ 17 (జనం సాక్షి)** దినదిన అభివృద్ధి చెందుతున్న తొర్రూరు పట్టణ కేంద్రంలోని బస్టాండులో బస్సులు లేక ప్రయాణికులు ఇబ్బందులకు గురి అవుతున్నారు అలాగే సౌకర్యాలు లేక ఇబ్బందులకు గురి అవుతున్నారు . ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 9 డిపోలలో మంచి ఆదాయాన్ని అర్జించి పెడుతున్న తొర్రూరు డిపో తొర్రూరు బస్టాండ్ లో సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుంది ప్లాట్ ఫామ్ లు తక్కువ ఉండడంతో చెట్ల కింద బస్సులను నిలపాల్సినటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. వర్షానికి సైతం బస్టాండ్ ఆవరణలో నీళ్లు నిలిచే పరిస్థితి ఉంది దసరా పండుగ సీజన్లో బస్సుల సంఖ్య పెంచకుండా ప్రయాణికులపై అదనపు భారం వేయడం జరిగింది .ఆదాయం మీద ఉన్న ధ్యాస బస్టాండ్లో సౌకర్యాల పైన ఇప్పటికైనా డిపో అధికారులు దృష్టి పెట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఖిలాషాపూర్ ఉన్నత పాఠశాలకు గేమ్స్ మెటీరియల్ బహుకరణ



**జనం సాక్షి రఘునాథపల్లి అక్టోబర్ 17** ఖిలా షాపూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో10వ తరగతి పూర్తి చేసిన 2003-04 బ్యాచ్ విద్యార్థి బృందం పాఠశాల అభివృద్ధిని విద్యార్థుల ప్రగతిని ఆకాంక్షి స్తూ రూ 16000 /- పదహారు వేల రూపాయల విలువగలిగిన ఆటల సామాగ్రిని పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ భారత రవీందర్ కు అందజేశారు. ఆటల సామాగ్రి అందజేసిన పూర్వ విద్యార్థుల ప్రతినిధులలో పుప్పాల వేణు ,డి రాజశేఖర్ బండి శంకర్ జక్కుల శివ యాకుబ్ పాషా, బొడ్డు జంపన్న, గాదె సంజీవ లు ఉన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న పూర్వ విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు డా రవీందర్ అభినందిచారు. ఈ కార్యక్రమం లో ఫిజికల్ డైరెక్టర్ సోమన్న , ఉపాధ్యాయ బృందం మరియు శ్రీనివాస్ , నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీని పట్టుకొని ఉన్న కార్యకర్తలకే గుర్తింపు ఇవ్వాలి

### పట్టణ మైనార్టీ అధ్యక్షుడు గౌస్ భాయ్



**బెల్లంపల్లి, అక్టోబర్ 17, (జనంసాక్షి )**గత పదేళ్లుగా పార్టీని పట్టుకొని ఉన్న కార్యకర్తలకే పార్టీలో ప్రాధాన్యత ఇవ్వాలని బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు గౌస్ భాయ్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలకు గత పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు నాయకులకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ నీ ఓడించాలని ప్రయత్నాలు చేసిన వారంతా కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే కాంగ్రెస్ పార్టీలో చేరి ఫోటోలకు ఫోజులిచ్చుకుంటూ మేమే కాంగ్రెస్ అని ప్రగల్బాలు పలుకుతున్నారని, పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలకు ఇందిరమ్మ కమిటీల్లో బాధ్యతలు ఇవ్వాలని కోరారు.

## సమీకృత మార్కెట్ భవనానికి గుండా మల్లేష్ పేరు పెట్టాలి

**బెల్లంపల్లి, అక్టోబర్ 17, (జనంసాక్షి )**బెల్లంపల్లి పట్టణంలోని సమీకృత కూరగాయల మార్కెట్ కు బెల్లంపల్లి నియోజకవర్గ మొట్టమొదటి ఎమ్మెల్యే అయిన సిపిఐ జాతీయ నాయకుడు కామ్రేడ్ గుండా మల్లేష్ పెట్టాలని కోరుతూ గురువారం సిపిఐ నాయకులు వినతిపత్రాలు అందజేశారు. పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు కృషి చేసిన గుండా మల్లేష్ పేరును సమీకృత మార్కెట్ భవనానికి నామకరణం చేయాలనీ ఆర్డీఓ, తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయాల్లో, ప్రత్యేకంగా మున్సిపల్ చైర్ పర్సన్ కు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలోసిపిఐ పట్టణ పార్టీ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, రాష్ట్ర మహిళా సమాఖ్య నాయకురాలు గుండా సరోజ, రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్ణిమ, మంచిర్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య, దాగం మల్లేష్, బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, జిల్లా సమితి సభ్యులు అక్కపెల్లి బాపు, గుండా చంద్రమాణిక్యం, మేకల రాజేశం, పట్టణ పార్టీ సహాయ కార్యదర్శి కొంకుల రాజేష్, పట్టణ కోశాధికారి మంతెన రమేష్, పట్టణ కార్యవర్గ సభ్యులు రత్నం రాజం, బొంకూర్ రామచందర్, బొల్లం తిలకంబెడ్కర్, పుట్టా శ్రీనివాస్, నాయకులు రత్నం ఐలయ్య, రాయమల్లు పాల్గొన్నారు.



# జీతం పై విరాక్తితో యువకుడు ఆత్మహత్య



**కడెం: అక్టోబర్ 17(జనం సాక్షి)** జీవితంపై విరక్తితో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన కడెం మండలంలోని అంబర్ పెట్ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపిన కథనం ప్రకారం... బొలిశెట్టి శ్రీనివాస్ (34) యువకుడు గత కొన్ని రోజులుగా మద్యానికి బానిసై మద్యం మానలేకపోతున్నానని మద్యం మత్తులో బుధవారం రాత్రి గుర్తుతెలియని పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్యానికి పాల్పడ్డాడు. అది గమనించిన కుటుంబ సభ్యులు నిర్మల్ ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందిస్తుండగా గురువారం రోజున ఉదయం దాదాపు 10:30 గంటల సమయంలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతుడి భార్య శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు.

# గిరిజనుల హక్కుల కోసం గెరిల్లా యుద్ధం సాగించిన ధృవతార కొమురం భీమ్



**పర్వతగిరి అక్టోబర్ 17 (జనం సాక్షి)**అంబేద్కర్ ఫెలోషిప్ రాష్ట్ర అవార్డు గ్రహీత జంగిల్ బాబుహక్కుల కోసం జల్ జంగిల్ జమీన్ అని నినదించి గిరిజనుల విముక్తి కోసం నాటి నిరంకుశ పాలకులకు వ్యతిరేకంగా గెరిల్లా యుద్ధం సాగించిన ఉద్యమ దృవ తారా కొమురం భీమ్ అని అంబేద్కర్ ఫెలోషిప్ రాష్ట్ర అవార్డు గ్రహీత జంగిలి బాబు అన్నారు. గురువారం కొమురం భీమ్ వర్ధంతి సందర్భంగా హైదరాబాదులోని మాసబ్ ట్యాంక్ వద్దగల దామోదరం సంజీవయ్య సంక్షేమ భవనం ప్రక్కన ఉన్న మ్యూజియంలో ఆదివాసి కొమురం భీమ్ వర్ధంతి సందర్భంగా జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. అంతకుముందు కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జంగిలి బాబు మాట్లాడుతూ కొమురం భీమ్ చేసిన పోరాటం వలన ఆదివాసీలకు గాని, అణగారిన వర్గాల వారికి గాని నేడు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయి అంటే అది కొమురం భీమ్ చేసిన త్యాగమని అన్నారు. ఆయనను స్పూర్తిగా తీసుకొని వారు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



**పర్వతగిరి అక్టోబర్ 17 (జనం సాక్షి)**పర్వతగిరి మండలంలోని చింత నెక్కొండ గ్రామానికి చెందిన దబ్బేట ఉప్పలమ్మ ఇటీవల మృతి చెందగా ఈ రోజున జరిగిన దశదిన కార్యక్రమాన్ని పురస్కరించుకొని దబ్బేటా ఉప్పలమ్మ చిత్రపటానికి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించి నైనది మృతురాలు కుటుంబ సభ్యులను నాయకులు పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య. ఆర్ ఎస్ పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దబ్బేట నరసయ్య. మాసాని యాకూబ్. చింత నెక్కొండ గ్రామ మాజీఎం.పీ.టీ.సీ.దబ్బేటయాలాద్రి జన్ను యాకయ్య తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ



**రాయపర్తి,అక్టోబర్ 17(జనంసాక్షి):**మండలంలోని కిష్టాపురం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎర్ర రాజు,అన్వేష్ కుటుంబాల విషయం ఎస్టి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్ ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డికి తెలియపరచగానే ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధుల ద్వారా ఇరు కుటుంబాలకు 50 కిలోల బియ్యం వంటనూనె అందించారు.నిరుపేద కుటుంబాలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడు అందుబాటులో సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు నిత్యవసర సరుకులు పంపిణీ చేసినందుకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ పి హెచ్ సి వల్లాల సుధాకర్,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ కార్యకర్తలతో యూసఫ్,యాకుబ్,కిష్టాపురం గ్రామానికి చెందిన దేవేందర్, యాదయ్య,విష్ణుమూర్తి,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ రాజకీయ కక్ష సాధింపు చర్యలు ప్రజలు గమనిస్తున్నారు



ఖానాపూర్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ ఇంచార్జ్ జాన్సన్ నాయక్

**కడెం: అక్టోబర్ 17(జనం సాక్షి)** ఖానాపూర్: కాంగ్రెస్ పార్టీ రాజకీయ కక్ష సాధింపు చర్యలు ప్రజలు గమనిస్తున్నారు అని ఖానాపూర్ బి అర్ ఎస్ ఇన్చార్జి జాన్సన్ నాయక్ అన్నారు. బుధవారం ఖానాపూర్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ నాయకుడు మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే ప్రతిపక్ష నాయకుడు కేటీఆర్ పై కేసులు పెట్టడన్ని తీవ్రంగా ఖండించారు. కేటీఆర్ కు కేసులు కొత్తేమీ కాదని ఆయన రాజకీయ జీవితమే ఉద్యమంతో మొదలైం దన్నారు.ఉద్యమ సమయంలో కేసీఆర్ నాయకత్వంలో వందల కేసులు ఎదుర్కొని ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర కేటీఆర్ దని అన్నారు.ఉట్నూర్ లో కేటీఆర్ పై అక్రమ కేసు నమోదు పిరికి పంద చర్య అన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం తప్ప మీరు పాలన గురించి మరచిపోయి మీ రాజకీయ కక్షసాధింపు చర్యలను ప్రజలుగ్రహిస్తున్నారు.కేసులు బనాయించడంలో ఉన్న శ్రద్ధ ఎన్నికల్లో ఇచ్చినా ఆరు గ్యారంటిలపై లేదని అన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలను బెదిరించే ఉద్దేశంతోనే ఇలాంటి అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. ప్రజా పాలనంటే ప్రశ్నించే ప్రజాప్రతినిధులపై ప్రతి పక్ష నాయకులపైన అక్రమ కేసులు పెట్టడమేనా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రజా సమస్యలపై, తెలంగాణ ప్రజల హక్కులపై కేటీఆర్ ప్రశ్నించడం ఆయన చేసిన నేరమా అని అన్నారు. ప్రజాస్వామ్యంలో బాధ్యత గల ప్రతిపక్ష పార్టీగా కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణ సాధించిన పార్టీగా బిఆర్ఎస్ పార్టీకి బిఆర్ఎస్ పార్టీ నాయకులకు తెలంగాణ రాష్ట్ర హక్కులపై మాట్లాడే పూర్తి హక్కులు ఉన్నాయని అన్నారు.కాంగ్రెస్ నాయకులు పాలనపై దృష్టి పెట్టాల్సింది పోయి ప్రతిపక్షాల నోరు మూయించాలనే కుట్రతో అక్రమ కేసులకు తెరతీస్తున్నారన్నారు ప్రభుత్వ పెద్దల ఒత్తిడితోనే ఈ కేసు పెట్టారని ఆయన ఆరోపించారు. ఇందిరమ్మ పాలన, ప్రజాపాలన అంటే ఇదేనా ఇలాంటి ఎన్ని బెదిరింపులకు పాల్పడిన సరే తెలంగాణ సాధకులు కేసీఆర్ నాయకత్వంలో కేటీఆర్ అడుగుజాడల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా గొంతుకగా ఉంటామని అన్నారు. ఉద్యమంలో ఇలాంటి ఎన్నో కేసులకు పెట్టిన బెదరకుండా తెలంగాణ సాధనలో కేటీఆర్ చేసిన పోరాటం గుర్తు చేసుకోవాలన్నారు. బిఆర్ఎస్ పార్టీకి కేసులు కొత్త కాదని రాబోయే రోజుల్లో తెలంగాణ ఉద్యమం తరహా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉద్యమం తప్పదని అన్నారు. ఇప్పటికైనా ఇలాంటి చర్యలు మానుకొని ప్రజలకు మేలు చేసే పనులు చేయాలని ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశం లో పార్టీ నాయకులు తదితరులు అన్నారు.

# షోయబ్ ఉల్లా ఖాన్ కత్తి కన్నా కలం గొప్పదని నమ్మినాడు



**గంగారం అక్టోబర్ 17 (జనం సాక్షి)**గంగారం మండల కేంద్రంలో పత్రిక రిపోర్టర్ ఆధ్వర్యంలో షోయబ్ ఉల్లా ఖాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగారం మండల టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రధాన కార్యదర్శి గుండగాని శ్రీధర్ మాట్లాడుతూ సమసమాజం కోసం, అణగారిన అమాయక ప్రజల కోసం ఏదో చేయాలన్న తపన బలంగా ఉన్న షోయబ్ జాతీయోద్యమ స్పూర్తితో జర్నలిజాన్ని వృత్తిగా ఎంచుకున్నాడు. మొదట షోయబ్ 'తేజ్ 'అ%య%ఉర్దూ పత్రికలో ఉప సంపాదకుడిగా చేరాడు. నిరంకుశ నిజాం ప్రభుత్వం, అతను తాబేదార్లయిన రజాకార్ల దౌర్జన్యాలు, అరాచకాలను తీవ్ర స్థాయిలో విమర్శిస్తూ వార్తలనే అస్త్రాలను సంధించాడు. ప్రజా సమస్యలపై పాలకులను నిలదీస్తూ ప్రజల్లో చైతన్యం తెచ్చే ప్రయత్నం చేశాడు. చివరకు 'తేజ్' పత్రికను నిషేధించారు.తేజ్ పత్రిక తర్వాత మందుముల నర్సింగరావు ఆధ్వర్యంలో వెలువడుతున్న 'రయ్యత్' అనే ఉర్దూ దినపత్రికలో చేరాడు. పాలకవర్గాల దౌర్జన్యాలను, దోపిడీని చీల్చి చెండాడాడు. కొంత కాలానికి నిజాం ప్రభుత్వం 'రయ్యత్' పత్రికను కూడా మూసివేయించింది. తన భార్య, తల్లి ఆభరణాలు అమ్మి 'ఇమ్రోజ్' అనే ఉర్దూ పత్రికను ప్రారంభించాడు. 'ఇమ్రోజ్' అంటే 'నేడు' అని అర్థం. 'ఇమ్రోజ్' దినపత్రిక తొలి సంచిక 1947 నవంబరు 1 వ తేదీన వెలువడింది. నిజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్ లో విలీనం చేయాల్సిందేనని ఖరాఖండిగా చెబుతూ సంపాదకీయాలు రాశాడు.కమ్యూనిస్టులు, ఆర్యసమాజ్ వారు, విద్యార్థులు, యూత్ లీగ్ ఎవరు పోరాటాలు చేసినా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వార్తలన్నీ ప్రముఖంగా ప్రచురించాడు. రజాకార్ల నాయకుడు ఖాసీం రజ్వీ 1948 ఆగష్టు 19 సభలో షోయబ్ చేతులు నరికివేస్తామన్నాడు. 1948 ఆగస్టు 21వ తేదిన కాచిగూడ రైల్వే స్టేషను రోడ్ లో ముష్కరులు అతను వార్తలు రాసే కుడి అరచేతిని ముష్కరులు నరికేశారు. 1948 ఆగస్టు 22 న తెల్లవారుజామున షోయబ్ తుది శ్వాస విడిచాడు.నిజాం సర్కార్. బందూకుల మధ్య జరిగింది. గోషామహల్ మాలకుంట శ్మశాన వాటికలో అతను ఖననం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో రవి, ప్రవీణ్, శేఖర్, సంతు, రాజు, అశోక్ పాల్గొన్నారు

## ఇసుక లారీ ఢీకొనడంతో దోమల రమేష్ మృతి మరొకరికి తీవ్ర గాయాలు



**మహదేవపూర్అక్టోబర్ 17 (జనం సాక్షి).** ఇసుకలారీ డీ కొనడంతో బెగూలుర్ గ్రామానికి చెందిన దోమల రమేష్ అక్కడి కక్కడే మృతి. మరొకరికి తీవ్ర గాయాలు. మహదేవపూర్ మండలం బెగూలుర్ గ్రామానికి చెందిన దోమల రమేష్ అదే గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ రైతులు ఇద్దరు కలిసి తమపంట పొలం దగ్గరికి పనిపై బైకుపై వెళుతుండగా బెగ్లూర్ గ్రామ శివారులో గల ఎల్ అండ్ టి రోడ్డు దాటుతున్న క్రమములో అంబటిపల్లినుండి ఇసుక లోడుతో వస్తున్న లారీ బైక్ ను ఢీ కొట్టడంతో బైకుపై ఉన్న దోమల రమేష్ కాలుపై లారి టైరుఎక్కడంవల్ల దోమల రమేష్ అనేరైతు అక్కడికక్కడే మృతిచెందాడు. మరో వ్యక్తి లక్ష్మీణరాయణ కు తలపై బలమైన గాయాలు కావడంతో ప్రధమ చికిత్స నిమిత్తం మహదేవపూర్ ప్రభుత్వఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం వరంగల్ తరలించారు.

## గ్రామైఖ్య సంఘ సమావేశం

**బెల్లంపల్లి, అక్టోబర్ 17, (జనంసాక్షి )** బెల్లంపల్లి మండలం దుగ్నేపల్లి గ్రామంలో గురువారం నాగమణి గ్రామైఖ్య సంఘ సమావేశం నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల అప్పు, పొదుపు ఖాతాలపై సమీక్షించారు. అరవై సంవత్సరాలపైబడిన ముగ్గురు సభ్యులకు పదవీవిరమణ చేస్తూ వారిని సన్మానించారు. పదవీవిరమణ పొందిన సభ్యులకు రావాల్సిన పొదుపు సొమ్మును అందజేశారు. ఈకార్యక్రమంలో నాగమణి గ్రామైఖ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు, ఓబి సభ్యులు, ఈసీ సభ్యులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, సీసీ, వీవోఏ పాల్గొన్నారు.

# నిరసన దీక్షకు పంబాల కులస్తులు కదిలిరావాలి



**వరంగల్ ప్రతినిధి: అక్టోబర్ 17 (జనంసాక్షి** పంబాల కులస్తులందరు ఈ నెల 21న హైదరాబాద్ లో నిర్వహించే నిరసన దీక్షకు కదలిరావాలని తెలంగాణ పంబాల కులవృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పంబాలకుల వృత్తి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల పాండు పిలుపునిచ్చారు. గురువారం ఒక ప్రకటనలు పాండు మాట్లాడుతూ, ఎస్సీ కుల గణన ఆధారంగా ప్రస్తుత జనాభా లెక్కల ప్రకారమే ఎస్సీ వర్గీకరణ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బైరి వెంకటేశం ఆదేశాల మేరకు ఈ నెల 21న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో జరిగే నిరసన దీక్షను విజయవంతం చేయాలని పాండు తెలిపారు. తెలంగాణ పంబాల కులవృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ. వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి రౌతు హరికృష్ణ, గడ్డం భార్గవ్, ములుగు జిల్లా బోడ మహేందర్ ఆధ్వర్యంలో హనుమకొండ ఎర్రగట్టు టెంపుల్ లో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పాండు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తుల భూపాల్ రాజు రాష్ట్ర కోశాధికారి బత్తుల శ్రీనివాస్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు గడ్డం భార్గవ్ ములుగు జిల్లా అధ్యక్షులు మహేందర్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండూరి సత్యానారాయణ, గౌరవ సలహాదారులు గడ్డం శివశంకర్, జిల్లా కోశాధికారి గడ్డం అశోక్, ఉపాధ్యక్షులు విజేందర్, గడ్డం రాజనర్సు, గుంటి స్వరణ్ కుమార్ గడ్డం శశికుమార్, గడ్డం శ్రీహరి,రౌతు రాంచందర్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన కోమరం భీం 84 వ వర్ధంతి



**నూగూర్ వెంకటాపురం అక్టోబర్ 17(జనం సాక్షి ):** -ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో 84వ కొమరం భీమ్ వర్ధంతి నీ ఆదివాసి సంఘాలు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలో 84వ కొమరం భీమ్ వర్ధంతిని పురస్కరించుకొని ముందుగా గ్రామ ఆదివాసి మహిళ పేరంటాలు, జజ్జరి నారాయణమ్మ,గొంది రమాదేవి, పేరంటాలు తో కొబ్బరికాయ కొట్టి కార్యక్రమము ప్రారంభించారు .ఆదివాసి గ్రామ పెద్దలు, మహిళ నాయకురాలు,ఆదివాసి సంఘాల ఐక్యవేదిక నాయకులు,కొమరం భీం విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆదివాసి సంఘాల నాయకులు పూనెం రామచంద్రరావు,పూనెం సాయి,చింత సోమరాజు, పర్శిక సతీష్ ,మాట్లాడుతూ కొమరం భీమ్ 84వ వర్ధంతి ని పురస్కరించుకొని ఆదివాసీల ఆరాధ్య దైవం గోండు బొబ్బిలి కొమరం భీం, కృషి వల్లనే ఆదివాసులకు హక్కులు భారత రాజ్యాంగంలోఐదవ, ఆరవ,షెడ్యూల్ భాగంలో పొందుపరచడం జరిగిందని వారు అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో 1/59 1/70 పీసా చట్టాలను పటిష్టంగా అమలు చేయాల్సినటువంటి ప్రభుత్వాలు చట్టాలను ఉల్లంఘిస్తూ నీరుగారుస్తున్నారనిఅన్నారు అటువంటి ప్రభుత్వాలకు కొమరం భీమ్ లాంటి గెరిల్లా పోరాటాలు జరిపి ఆదివాసులకు న్యాయం జరిగే వరకూ ఉద్యమాలు చేయాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను నిర్వహించుటకు విడుదల చేసిన జీవో,నెంబర్ 33 పూర్తిగా ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి చట్టాలకు విరుద్ధమని చట్టం ఉండంగా చట్టానికి వ్యతిరేకంగా ఏజెన్సీ ప్రాంతంలో జీవో,నెంబర్ 33 చల్లదని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని తెలిపారు. సోమరాజు,జజ్జరి సుదర్శన్,పూనెం రామచంద్రావు, కనితి వెంకటకృష్ణ, ఉయిక శంకర్,పూనెం రమేష్,ఉండం ప్రసాద్,పూనెం పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## గుడుంబా స్థావరాలపై సోదా



**బయ్యారం,అక్టోబర్17(జనంసాక్షి):** మహబ రాబాబాద్ ఎస్పీ రామ్ నాథ్ కేకన్ ఆదేశాల మేరకు గుడుంబా నిర్మూలనకై బయ్యారం మండలంలోని రామచంద్రపురం గ్రామం లో గురువారం సోదాలు నిర్వహించగా సూరబోయిన సావిత్రి,పెంకు తండాలో భూక్యా కోమటి ల వద్ద నాటు సారా, బెల్లం పానకం లభించగా వీరి వద్ద నుండి సుమారు 50 లీటర్ ల సారా, 200 లీటర్స్ బెల్లం పానకం పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యాపారి మృతి

**బెల్లంపల్లి, అక్టోబర్ 17, (జనంసాక్షి )**
బెల్లంపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి విజయ్ ఆటో స్టోర్ రాజేష్ కార్వా రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యాడు. రాజేష్ కార్వా గురువారం ఉదయం పని నిమిత్తం కారులో హైదరాబాద్ కు బయలుదేరాడు. సిద్దిపేట – గజ్వేల్ మార్గమధ్యలో కారు అదుపుతప్పి బోల్తా పడటంతో తీవ్ర గాయలైన రాజేష్ కార్వా మృతి చెందాడు. రాజేష్ కార్వా మరణంతో బెల్లంపల్లి పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## పెండింగులో ఉన్న ఫీజురియంబర్స్మెంట్,స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి



**నర్సంపేట అక్టోబర్ 17 (జనం సాక్షి)** నర్సంపేట డివిజన్ కేంద్రంలో పిడిఎస్ యు ఆధ్వర్యంలో స్థానిక వరంగల్ రోడ్ సెంటర్లో విద్యార్థులతో రాస్తారోకో నిర్వహించి, అనంతరం విద్యార్థులతో భారీ ప్రదర్శన చేసి ఆర్డిఓ కృష్ణవేణి పెండింగులో ఉన్న ఫీజురియం బర్స్మెంట్,స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి మెమోరాండం అందించడం జరిగింది. వారు అన్నారు ధర్నాను ఉద్దేశించి పి.డి.ఎస్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యలను పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోందని, దానిలో భాగంగానే గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ ఉపకార వేతనాల బకాయిలను చెల్లించడం లేదని తెలిపారు. తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న కోట్ల బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే జూనియర్, డిగ్రీ కళాశాలలకు పక్కా భవనాలు నిర్మించాలని కోరారు. ఎస్సీ ఎస్టీ బిసి విద్యార్థులకు వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు.అలాగే చలికాలం ప్రారంభమై ఇంతవరకు హాస్టల విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయలేదని వెంటనే అన్ని హాస్టల్లో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయాలని కోరారు.పోయిన ప్రభుత్వ సమయంలో విద్యా సంస్థలు మూతపడి విద్యార్థులు విద్యకు దూరం అయిన పరిస్థితి ఉంటే మరోపక్క ఇప్పుడున్న ప్రభుత్వం వసతులు కల్పించ లేక విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. కావున రాష్ట్ర వ్యాప్తంగా విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు . లేనియెడల పి డి ఎస్ యవిద్యార్థి సంఘంగా విద్యార్థుల పక్షాన ఎంతటి త్యాగానికైనా సిద్ధపడి ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సందీప్ , విజయ్, సుష్మంత్,బాలక్రిష్ణ, ఉష,లావణ్య,కావ్య, దిలీప్,శివాజీ,వివేక్,పవన్, నిఖిత తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం చేసిన మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 17, ( జనం సాక్షి ) :** మండలంలోని తాటికొండ లో నారదాసు ఐలయ్య మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న స్టేషన్ ఘన్పూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి గ్రామానికి చేరుకొని మృతుడి కుటుంబ సభ్యులను పరా మర్శించారు. అనంతరం మృతుడి కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అంద జేయడం జరిగింది.అదేవిధంగా ఇటీవలమరణించిన ముక్కము ల రాజయ్య కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు 5వేల రూపాయల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో చల్లా సుధీర్ రెడ్డితోపాటు కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఎడమ కట్టమల్లు,గ్రామ స్తులు, నీల వెంకట్నర్స్,నారదాస్ కుమార్, పండుగ బద్రి, బోయిని ఎల్లయ్య, నారబోయిన మల్లేష్,సిద్దుల సుదర్శన్,బర్మా మల్లేష్, నర్రముల చెరాలు,సాయి రెడ్డి బాలరాజు, తాటికొండ సంపత్, చొక్కం శీను, పాలకుర్తి నాగరాజ్, బొల్లం నాగరాజ్, కాసర్ల తిరుమలేష్,శ్యామ ల నరేష్, ముక్కముల లింగయ్య, బర్మా మల్లేష్, నర్రెముల చెరాలు, సాయి రెడ్డి బాలరాజు,చొక్కం శీను, పాలకుర్తి నాగరాజ్, నాయకులు, కులపెద్దలు తదితరు లు పాల్గొన్నారు.

## ఓసి-3 ఉద్యోగులకు యూనిఫాంల పంపిణి



**రేగొండ,(గణపురం) అక్టోబర్17(జనం సాక్షి)** మండలంలోని కేటీకే ఓసి త్రీ ప్రాజెక్టులో పనిచేస్తున్న ఉద్యోగులకు నూతనంగా సంస్థ ఏర్పాటు చేసిన యూనిఫాం లను గురువారం మేనేజర్ లు భాను ప్రసాద్ రాంబాబులు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా మేనేజర్ భానుప్రసాద్ మాట్లాడుతూ, ఉద్యోగులు నైలాన్ టీషర్టులు ధరించడం మానేసి, నూతన యూనిఫాం ధరించడం ద్వారా ప్రమాణాలను పాటించవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిట్ స్థాయి యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న మార్కెట్ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 17 , (జనం సాక్షి ) :** చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువా రం రోజున స్టేషన్ ఘన్పూర్ మార్కెట్ చైర్ పర్సన్ జూలకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి నూతనంగా నియమిం చబడి మొదటిసారి శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన మార్కెట్ చైర్మన్ జూలకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి మాట్లాడుతూ రైతులందరూ పాడి పంటలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని స్వామివారిని కోరుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా మార్కెట్ అభివృద్ధికి శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చిల్పూర్ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేష్, మార్కెట్ డైరెక్టర్ లు యశ్వంత్ రెడ్డి,పేరాల సుధాకర్,కొండాపూర్ గ్రామశాఖ అధ్యక్షుడు రాజు, అరుణ, రాజ కొమురయ్య, యాదగి రి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో కళా ఉత్సవ్ పోటీల నిర్వహణ



**.పర్వతగిరి అక్టోబర్ 17,( జనం సాక్షి )** జడ్.పి.హెచ్.ఎస్ పర్వతగిరి పాఠశాలలో పర్వతగిరి మండల స్థాయిలో కళా ఉత్సవ్ పోటీలు నిర్వహించారు.నాటికలు, వాయిద్య పరికరాలు, నృత్యాలు,చిత్రలేఖనం,నాటికలు గాత్ర సంగీతం,కథలు చెప్పడం అనే ఆరు అంశాలలో పోటీలు నిర్వహించి విజేతలను బిర్లా ఓపెన్ మైండ్స్ పాఠశాల,వరంగల్ లో జరిగే జిల్లాస్థాయి పోటీలకు ఎన్నిక చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి జి లింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు మంచి కళలను ప్రదర్శించారని జిల్లా స్థాయిలో ఇంకా మెరుగైన ప్రదర్శన చేసి జిల్లా స్థాయిలో ప్రతిభ చూపాలని కోరారు.ఈ సమావేశానికి అధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు,కొంకపాక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బిక్షపతి,కోఆర్డినేటర్ లు గా డాక్టర్ ఎం భాస్కర్, జయరాజు న్యాయ నిర్ణయతలుగా ఈ శాంతికిరణ్, తిరుమల,రాధాకృష్ణకుమారి, సుభాషిని,లలితా దేవి, జి కిషన్,జి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన బడే నాగజ్యోతి



**మంగపేట అక్టోబర్ 17(జనంసాక్షి)**మండలంలో గురువారం వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న భారాస పార్టీ మాజీ జడ్పీ చైర్పర్సన్,ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి .మండలంలోని నరసింహసాగర్ గ్రామానికి చెందిన మండల యూత్ నాయకులు గౌని రమేష్ నూతన గృహప్రవేశ కార్యక్రమాలను పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మామిడిగూడెం గ్రామంలోని నూతన వధూవరులైన యాలం గౌతమి-రేవంత్ విందు కార్యక్రమాల్లో పాల్గొని వారిని ఆశీర్వదించారు. అలాగే ఇటీవల మల్లూరు గ్రామంలో గుండారపు రమేష్ తల్లి మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం తిమ్మంపేట గ్రామానికి చెందిన భారాసా పార్టీ మాజీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పూసల నరసింహారావు తల్లి ముత్తమ్మ చిత్రపటానికి పూలు వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్,జిల్లా సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి,రైతు సహకార సంఘం వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, నూతిలకంటి ముకుందం, చిట్టీమల్ల సమ్మయ్య, చల్లగురుగుల తిరుపతి,కర్రీ శ్యాంబాబు,ఉడుగుల శ్రీనివాస్ యాదవ్,యగ్గడి అర్జున్,పొదెం రాంబాబు,మునిగాల సాంబులు,ఏటూరునాగారం మాజీ సర్పంచ్ ఈసం రాంమూర్తి,సోషల్ మీడియా వారియర్స్,గుడివాడ శ్రీహరి, గందం కిషోర్,పిల్లలమర్రి వేణు,మునిగాల నరేష్ , పూజారి సతీష్,తదితరులు పాలుగోన్నారు.

## పాలి వారితో స్నానాలు చేయొద్దని దేశదినకర్మలో అవమానించారు



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 17, ( జనం సాక్షి ) :** దశదిన కర్మలో పాల్గొనేందుకు వెళ్లిన దంపతులను తమతో పాటు స్నానాలు చేయవద్దని అవమానించి పరుష పదజాలంతో నానా బూతులు తిడుతూ పాలివారు అవమానించారని తోటకూరి ఉపేంద్ర, ఎల్లయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు తోటకూరి ఉపేంద్ర, ఎల్లయ్యల కథనం ప్రకారం స్టేషన్ ఘన్ పూర్ మండలం ఇప్పగూడెంకు చెందిన తోటకూ రి హనుమంతు ఇటీవల మృతి చెందాడని, అతడి దశదినకర్మలో సామూహిక స్నానాలు చేయడానికి వెళితే తోటి పాలు వారు తమతో స్నానాలు చేయవద్ద ని వెళ్లగొట్టారని తెలిపారు. నానా బూతులు తిడుతూ మీరు ఇక్కడ స్నానాలు చేయవద్దు,భోజనాలు చేయొ ద్దని మీకు పాలివాళ్లతో సంబంధం లేదని ఆగ్రహావేశా లు వ్యక్తం చేస్తూ మమ్మల్ని అక్కడి నుండి తరిమేశార ని తెలిపారు. మాకు జరిగిన అవమానాన్ని భరించలేక పోలీసులను ఆశ్రయించినట్లు బాధితులు తెలిపారు. తమను అవమానించిన వారిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు.

## కాశిబుగ్గ శ్రీ రంగనాథ స్వామిని తాకిన సూర్యకిరణాలు



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 17 (జనం సాక్షి)** కాశిబుగ్గలోని ప్రసిద్ధిగాంచిన అతి పురాతన శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో ఈరోజు ఉదయం 6:30 నిమిషములకు రంగనాథ స్వామి పై సూర్యకిరణాలు పడ్డాయి ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వంగరి రవి ప్రధాన కార్యదర్శి చిలుపూరి సురేష్ కోశాధికారి సుల్తానా సమ్మక్క ఆలయ కమిటీ బాధ్యులు మౌటంశ్రీనివాస్ కోలా కవిత విరాటి ప్రకాష్ రెడ్డి రాగుల ప్రసాద్ ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు గడ్డం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## స్వామివారిని దర్శించుకున్న మార్కెట్ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 17 , (జనం సాక్షి ) :** చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం రోజున నూతన స్టేషన్ ఘన్పూర్ మార్కెట్ చైర్ పర్సన్ జూలకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జూలకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చిల్పూ ర్ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేష్, మార్కెట్ డైరెక్టర్ లు యశ్వంత్ రెడ్డి, పేరాల సుధాకర్, కొండాపూ ర్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజు, అరుణ, రాజ కొము రయ్య, యాదగిరి, నాయకులు, కార్యకర్తలు తదితరు లు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలలో సౌకర్యాలు అన్ని కల్పిస్తాం- ఎమ్మెల్యే



**భూపాలపల్లి, అక్టోబర్ 17, (జనం సాక్షి)..**వైద్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా మెడికల్ కళాశాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కేంద్రంలోని వైద్య కళాశాలను సందర్శించారు.ఈ సందర్భంగా మెడికల్ కళాశాలప్రొఫెసర్లు, సింగరేణి జి.యం, వైద్య కళాశాల కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ వైద్య కళాశాలను పూర్తి స్థాయిలో నిర్వహించేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.వైద్య కళాశాలలో 120 మంది బాలికలు, 80 మంది బాలురు వైద్య విద్యను అభ్యసిస్తున్నారని సింగరేణి అధికారులతో చర్చించి అదనంగా రామప్ప కాలనిలో ఒక బ్లాక్, 14 క్వార్టర్లు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి వైద్య కళాశాల భవన నిర్మాణానికి పెండింగ్ ఉన్న బకాయిలు మంజూరు చేస్తామని అన్నారు. అసంపూర్తిగా ఉన్న కళాశాల భవనాన్ని సంవత్సరం కాలంలో పూర్తి చేయిస్తామని అన్నారు. రెండవ సంవత్సరం విద్యార్థులకు తరగతులు నిర్వహణకు అవసరమయ్యే ప్రాక్టికల్ ల్యాబ్, లెక్చరర్ హాల్ ను 20 రోజులలో అందుబాటులోకి తేవాలని ఇంజనీరింగ్ అధికారులను అదేశించారు.విద్యార్థులు కళాశాల నుండి జిల్లా ఆసుపత్రికి వెళ్ళడానికి 2 బస్సులు ఏర్పాటు చేస్తామని 21వ తేదీ నుండి రెండవ సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభించాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వం తరుపున అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులు అడ్మిషన్లు పూర్తి కాగానే క్లాసులు ప్రారంభించాలని తెలిపారు. వైద్య కళాశాల అధ్యాపకులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని కోరారు.అనంతరం రామప్ప కాలనిలో మోడికల్ కళాశాల విద్యార్థుల కోసం కేటాయించిన క్వార్టర్లు ను సింగరేణి జియం తో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిన్ టెండెంట్ నవీన్ కుమార్, సింగరేణి జి యం హబీబ్ హుస్సేన్, వైద్య కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



**మహదేవపూర్ అక్టోబర్ 17 జనం సాక్షి** మహదేవపూర్ మండలం అన్నారం గ్రామానికి చెందిన మాదరి శ్రీనివాస్ అప్పుల బాధ భరించలేక తన నివాసంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. అతనికి భార్య రాజేశ్వరి కుమార్తె.కుమారుడు ఉన్నారు. మాదరి శ్రీనివాస్ గత రెండు మూడు సంవత్సరముల నుండి భూములు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసుకునేవాడు వ్యవసాయములో పంట సరిగా రాకపోవడంతో నష్టము జరిగిందని 5 లక్షల రూపాయలు అప్పులు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**రామకృష్ణాపూర్, అక్టోబర్ 17 (జనంసాక్షి) :** క్యాతన్ పల్లి పురపాలక సంఘ కార్యాలయములో మహర్షి వాల్మీకి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. మహర్షి వాల్మీకి చిత్ర పటానికి మునిసిపల్ చైర్ పర్సన్ జంగం కళ, కమిషనర్ మురళీకృష్ణ పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో మేనేజర్ స్వామి, రెవిన్యూ అధికారి సతీష్, కౌన్సిలర్లు పార్వతి విజయ, రేవెల్లి ఓదెలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కొమరం భీమ్ వర్ధంతి జరుపుకున్న రాంపూర్ గ్రామస్తులు

**జైనథ్ జనం సాక్షి అక్టోబర్ 17** జైనథ్ మండలంలోని రాంపూర్ గ్రామస్తులు వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు ప్రధాన్ గ్రామ ప్రెసిడెంట్ బంటి మాట్లాడుతూ కొమురం భీం చేసినటువంటి ఉద్యమాలు ఆయన చేసినటువంటి త్యాగాలను గుర్తు చేసుకుని కుంబంబ లాంటి ధైర్యాన్ని పెంపొందించుకోవాలని ప్రెసిడెంట్ తెలియజేశారు గ్రామస్తులు ఏ లోకేష్ఏభూమన్నఎన్లక్ష్మణ్జివిట్టల్ కేవసంత్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళా మోర్చా ద్వారా బిజెపి సభ్యత్వ నమోదు క్యాంపు



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 17 (జనం సాక్షి)** వరంగల్ చౌరస్తాలో ఉదయం నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు వరంగల్ జిల్లా సభ్యత్వ నమోదు సంయుక్త మోర్చాల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ మరియు మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కాసు శిల్ప ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తాలో సభ్యత నమోదు క్యాంపు నిర్వహించడం జరిగింది. వందల మంది ప్రజలు నరేంద్ర మోడీ పాలనకు మద్దతు పలుకుతూ సుమారు 600 మంది సభ్యత్వం పొందారు, ఈరోజు వరకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా 57,000 మంది స్వచ్ఛందంగా సభ్యత్వం పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సభ్యత్వ జిల్లా ప్రముకు కుసుమ సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ సా, శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రుణాల పై వివో గ్రూప్ సభ్యులకు అవగాహన

**భీమదేవరపల్లి:అక్టోబర్17(జనం సాక్షి)** భీమదేవరపల్లి మండలంలోని కొప్పూర్ గ్రామంలో గురువారం వివో గ్రూప్ సభ్యులతో మీటింగు ఏర్పాటు చేసి వంగర తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో వివో గ్రూప్ సభ్యులకు ప్రభుత్వం అందించే రుణాల పై కళాకారులు పాటల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ రెహమాన్ ,రూబీన, పాల్గొని క్యాన్సర్ స్కానింగ్ వ్యక్తిగత శుభ్రత పై సీజినల్ వ్యాధుల పై వివో గ్రూప్ సభ్యులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రెహమాన్,రూబీన, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ సిబ్బంది,సిఏ కొమ్ముల స్వరూప,ఏఎన్ఎమ్ స్వరూప,ఆశ కార్యకర్తలు కొమ్ముల రాణి,కొమ్ముల స్వరూప,గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

